పీర్జాదిగూడలో గణపతి పూజలో పాల్గొన్న మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, నాయకులు

ఉప్పల్: చిలుకానగర్‌లోని వినాయకమండపం వద్ద అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల

మల్కాజిగిరిలోని మండపంలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్

వైభవంగా నవరాత్రి వేడుకలు

శామీర్‌పేట: హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో రూ.101000కు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న దద్దుకుంట్ల రమేశ్‌రెడ్డి.

భోగారంలోని వినాయకుడికి పూజలు నిర్వహించిన నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి


జవహర్‌నగర్: గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్

ఉప్పల్:నాచారంలో గణపతి మండపంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

క్రాంతి కాలనీలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో (ఎన్ఆర్ డెవలపర్స్) నరిగే రమేశ్ సహకారంతో పీఆర్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యాలతో అలరించారు.

ఉప్పల్ భగాయత్‌లోని నవ్య మెట్రో అపార్ట్‌మెంట్‌లో గణపతికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఉప్పల్: సుచిత్ర గోదావరి హోమ్స్‌లోని గాయత్రినగర్‌లో గణపతి మండపం వద్ద పెన్నులు, పుస్తకాలతో పూజలు చేసిన చిన్నారులు

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం

ఘట్‌కేసర్,సెప్టెంబర్15: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ఎమ్మెల్సీ,ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి,చౌదరిగూడ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహకాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా కప్పి మెమోంటోను అందజేసి కోదండరాం సన్మానించారు.ఈ కార్యక్రమంలో నారపల్లి,చౌదరిగూడ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు,కోశాధికారి టి.కృష్ణ,పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్, నాయకుడు మారం లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సఫిల్‌గూడ వద్ద ట్రాఫిక్ మళ్లింపు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 15: వినాయక నిమజ్జనం సందర్భంగా సఫిల్‌గూడ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సఫిల్‌గూడ చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా మెట్టుగడ్డ నుంచి వచ్చే భారీ వాహనాలను మల్కాజిగిరి వైపు అనుమతించకుండా వాటిని లాలాపేట్ వైపు మళ్లిస్తారు. నేరేడ్‌మెట్ వైపు వెళ్లాల్సిన వారు లాలాపేట నుంచి మౌలాలి, ఈసీఐల్ మీదుగా వెళ్లాలి. మల్కాజిగిరి చౌరస్తా నుంచి ఉత్తనంనగర్ వైపు, జడ్‌టీఎస్ వైపు మళ్లిస్తారు. వినాయక్‌నగర్, నేరేడ్‌మెట్ వైపు వెళ్లాల్సినవారు జెడ్‌టీఎస్, మౌలాలి, ఈసీఐఎల్ వైపు మళ్లిస్తారు. ఏఓసీ నుంచి వచ్చే వాహనాలను గౌతంనగర్ వైపు మళ్లిస్తారు. మల్కాజిగిరి వెళ్లాల్సిన వారు గౌతంనగర్, అనుటెక్స్ నుంచి వెళ్లాలి. బలరాంనగర్ నుంచి వచ్చేవారు విజయడైగ్నోస్టిక్స్ నుంచి ఉత్తంనగర్ ఆర్‌యూబీ, గౌతంనగర్ నుంచి మల్కాజిగిరి వైపు మళ్లిస్తారు. వినాయక్‌నగర్ నుంచి వచ్చే వాహనాలను డీఏసీ స్కూల్ వైపు ఈస్ట్ ఆనంద్‌బాగ్ మీదుగా మళ్లిస్తారు. నేరేడ్‌మెట్ చౌరస్తా నుంచి వచ్చే వాహనాలను రామకృష్ణాపురం మళ్లిస్తారు. మెట్టుగూడ వైపు వెళ్లాల్సినవారు రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ నుంచి ఏఓసీ మీదుగా వెళ్లాల్సి ఉంది. నేరేడ్‌మెట్ నుంచి సైనిక్‌పురి, ఈసీఐఎల్, హెచ్‌బీకాలనీ, లాలాపేట వైపు వెళ్లాల్సి ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

సఫిల్‌గూడ చెరువు వద్ద నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు మ్యాప్

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

కీసర, సెప్టెంబర్ 15: మిత్రుడు చనిపోవడంతో తోటి మిత్రులంతా ఒక్కటై ఆ కుటుంబానికి అండగా నిలిచారు. కీసరలోని శివాజీనగర్ కాలనీకి చెందిన సాదా ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందాడు. దీతో అతని తోటి మిత్రులు కలిసి చేయిచేయి కలిపి వారికి తోచిన విధంగా రూ. 57వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం ఆంజనేయులు కుటుంభసభ్యులకు అందజేశారు.

ఆంజనేయులు కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందిస్తున్న తోటి మిత్రులు

రాజీవ్ రహదారి విస్తరణలో వెడల్పు తగ్గించాలి

ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న తూంకుంట మెయిన్ రోడ్డు బిల్డింగ్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.

శామీర్‌పేట, సెప్టెంబర్ 15 : రాజీవ్ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు వెడల్పును తగ్గించి దుకాణదారులకు న్యాయం చేయాలని తూంకుంట మెయిన్ రోడ్డు బిల్డింగ్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసుల సుభాష్‌గౌడ్ కోరారు. ఆదివారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ రహదారి విస్తరణలో ప్రజలు, దుకాణదారుల విజ్ఞప్తిని పరిశీలించాలని కోరారు. రోడ్డు విస్తరణలో 200 ఫీట్లు ఉన్న రోడ్డు విస్తరణను తగ్గించి దుకాణదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మెయిన్ రోడ్డు బిల్లింగ్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు విద్యాసాగర్, సోనారామ్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌గౌడ్, సహాయ కార్యదర్శి విక్రమ్‌గౌడ్, ఆంజనేయులు, సభ్యులు నాగేందర్, మధు, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ ఉన్న రంగాలను విద్యార్థులు ఎంచుకోవాలి

ఓరియంటేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రావ్.

ఘట్‌కేసర్,సెప్టెంబర్15: సాంకేతికంగా ఆదరణ ఉన్న రంగాలను ఎంచుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని ఏఐఎన్‌టీ వైస్‌ప్రెసిడెంట్ శ్రీధర్‌రావ్ సిద్ధు అన్నారు.పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆదివారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీధర్‌రావ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకుడు,ఛాన్స్‌లర్ కేటీ మాహి,కో ఛాన్స్‌లర్ బి.నర్సింహ్మారెడ్డి,కళాశాల సీఈఓ కేటీ అభిజిత్ రావు,రిజిస్ట్రార్ చంద్రశేఖర్,హెచ్‌ఓడిలు,అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీపీసీసీ నూతన అధ్యక్షుడికి ప్రమాణస్వీకారానికి తరలిన శ్రేణులు

రామంతాపూర్,సెప్టెంబర్ 15: తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి రామంతాపూర్ , హబ్సిగూడ కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. న్యాయవాది, పీసీసీ మెంబర్ దర్శనం వినోద్ ఆధ్వర్యంలోపలువురు నేతలు భారీ ర్యాలీతో వెళ్లి మహేశ్‌కుమార్ గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వినీత్,అప్రోజ్,మధు,మహేశ్, శ్రీకర్,రాజేశ్, సందీప్,మురళిపాల్గొన్నారు

'కుమార్తె మృతిపై దర్యాప్తు చేయండి'

కీసర, సెప్టెంబర్ 15: తన కుమార్తె మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఓ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కీసరలోని ఓ దవాఖానలో దేశ్‌పాండే కావ్య (18) నర్స్‌గా పనిచేస్తుంది. ఈనెల 14న ఆమె ఆరోగ్యం బాగాలేదని కావ్య తండ్రికి దవాఖన సిబ్బంది సమాచారం ఇచ్చారు. అక్కడికి కావ్య తండ్రి రవి చేరుకోగా అప్పటికే ఆమె ఆపస్మారకస్థితిలో ఉంది. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం భువనగిరి ప్రభుత్వ దవాఖానకు, అక్కడి నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందింది. తన కుమార్తె మృతిపై విచారణ చేయాలని ఆదివారం ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

లక్ష్మీబాయి,

మాలోత్ నవీన్ (ఫైల్)

పీర్జాదిగూడ,సెప్టంబర్ 15: యువకుడు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... మేడిపల్లి సుదర్శన్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మాలోత్ రతినాయక్ కుమారుడు నవీన్ (21) ఈనెల14న రాత్రి పానిపూరి తిని వస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో..

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఫెన్స్‌కాలనీలో నివాసం ఉంటున్న కల్లూరి లక్షీమబాయి (36) తన భర్తతో కలిసి వాచ్‌మెన్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల14న ఇంట్లో తన భర్తతో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఈ రోజు వరకు తిరిగి ఇంటికి రాలేదు. ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త గంగాధర్ ఆదివారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర:కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి

ఉప్పల్, సెప్టెంబర్ 15 : ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. ఈ మేరకు శుభాకాంక్షలు తెలిపి, అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గిరిబాబు, మాజీ కార్పొరేటర్ పావనిమహిపాల్‌రెడ్డి, సుధాకర్, కె.శ్రీధర్, వినీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో బంగారు పతకం

బెంగళూర్‌లో ఆదివారం జరిగిన నాలుగో నేషనల్ లెవల్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో చెంగిచర్ల క్రాంతి కాలనీకి చెందిన నరిగే శ్రేయాన్స్ గోల్డ్,సిల్వర్ మెడల్ సాధించాడు.

సైంటిఫిక్ టెంపర్‌ను అలవాటు చేసుకోవాలి

ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం

- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం
- జనవిజ్ఞానవేదిక 5వ రాష్ట్ర మహాసభలు ముగింపు
- నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

కాప్రా, సెప్టెంబర్ 15:ఎదుగుతున్న భారతదేశంలో ప్రతి ఒక్కరూ సైంటిఫిక్ టెంపర్ అలవాటు చేసుకోవాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు. ఏఎస్‌రావునగర్ అణుపురం కమ్యూనిటీహాల్‌లో జనవిజ్ఞానవేదిక 5వ రాష్ట్ర మహాసభల ముగింపు సమావేశా లకు సీనియర్ ఐఏఎస్ అధికారి, విద్యాశాఖ ప్రిన్స్‌పాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ప్రొఫెసర్ కే.నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సం దర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ పాజిటివ్‌ను పాజిటివ్‌గా నెగిటివ్‌ను నెగిటివ్‌గా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. సైంటిఫిక్ బేస్‌తో సమాజంలో పెరుగుతున్న ఆకృత్యాలను ప్రశ్నించాలని అన్నారు. ధనికుల చేతిలో సైన్స్ బందీకాకుండా చూడాలని సైన్స్ పేరుతో ప్రజలకు లాభం చేసే పనులకు ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయకూడదని అన్నారు. ప్రొఫెసర్ కే.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ సైన్స్, రిలీజియన్స్ వేర్వేరు మార్గాల్లో ప్రయాణిస్తాయని, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడం, విశ్వాసాలను కలిగించడం జేవీవీ పని అని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా ప్రతి నిధులందరి సమక్షంలో ఎనిమిది తీర్మానాలను ఆమోదించారు. జనవిజ్ఞానవేదిక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

–జేవీవీ నూతన కమిటీ

జనవిజ్ఞానవేదిక తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షులుగా చెలిమెల రాజేశ్వర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ కే.లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, ఎస్.జితేందర్, అలవాల నాగేశ్వర్‌రావు, ఆర్.వెంకటేశ్వరరావు, రావుల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రాజా, కార్యదర్శులగా రవీందర్‌రెడ్డి, గంగరాజు, వెంకటరమణారెడ్డి, మ హేంద్ర, శ్రీనివాసరావు,వెంకటరమణ, కోశాధికారిగా నాగరాజు, మరో 11 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జ్యోతిష్యం మూఢనమ్మకం కాదు

రామంతాపూర్,సెప్టెంబర్ 15 : ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలాజికల్ 2024 జాతీయ సదస్సును ఉప్పల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఐఏఎస్ ఐసీఎస్ అధ్యక్షులు ఏబీ శుక్ల ప్రసంగించారు.

గత కర్మలను తెలుసుకోవాడానికి వేదశాస్త్రాన్ని అను సంధానించగల రుణానుబంధం అనే బావనపై ప్రసగించారు.సీనియర్ జాతీయ ఉపాధ్యక్షులు గాయత్రి వాసుదేవ్ మాట్లాడుతూ జ్యోతిష్యం అనే ఒక శాస్త్రం మూఢ నమ్మకం కాదన్నారు.జ్యోతిష్యం అనేది ధోరణుల శాస్త్రం ఒక నిర్ధారణకు వచ్చే ముందు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నవనీత్‌కౌశిక్ మాట్లాడుతూ వాస్తు శాస్త్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలలనుండి 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్ట్రాలజికల్ సదస్సులోజ్యోతిష్య గ్రంథం ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు